Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
Www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

శుక్రవారం 24-04-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 312 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## భారత్‌ను నరకంతో పోల్చిన ట్రంప్

### HYD ఇరాన్ ఎంబసీ కౌంటర్




**న్యూస్ డెస్క్, 23 ఏప్రిల్ (ఇది కద నిజం):** తన చర్యలతో స్వదేశంతో పాటు విదేశాలలో తీవ్ర విమర్శలు మూటగట్టుకుంటున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్‌పై అక్కసు వెల్లగక్కాడు. తాజాగా ఆయన భారత్‌ను నరకంతో పోల్చాడు.భారత్, చైనా సహా ఇతర దేశాలను నరకాలతో పోలుస్తూ అమెరికన్ రేడియో హోస్ట్ మైఖెల్ సవేజ్ షేర్ చేసిన లేఖను ట్రంప్ రీపోస్టు చేయడం తీవ్ర దుమారం రేగింది.

## నేటి నుంచి స్కూళ్లకు వేసవి సెలవులు




**న్యూస్ డెస్క్, 23 ఏప్రిల్ (ఇది కద నిజం):** తెలంగాణ, ఏపీలోని పాఠశాల విద్యార్థులకు వేసవి సెలవులు వచ్చేశాయి. 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం ప్రకటించిన క్యాలెండర్ ప్రకారం నేటి నుంచి ఎండాకాలం సెలవులు మొదలయ్యి, బళ్ళు మూతపడనున్నాయి. ఏప్రిల్ 24 నుండి ప్రారంభం కానున్న ఈ సెలవులు జూన్ 11 వరకు, అంటే దాదాపు 48 రోజుల పాటు కొనసాగనున్నాయి. గురువారం పాఠశాలలకు చివరి పని దినం కావడంతో విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రోగ్రెస్ రిపోర్ట్స్ అందించారు.

## బీజేపీ ఫుల్ సపోర్ట్ ఆర్టీసీ కార్మికులకే




### కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

న్యూస్ డెస్క్, 23 ఏప్రిల్ (ఇది కద నిజం): రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతును ఇస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. గురువారం సికింద్రాబాద్ పరిధిలోని సీతాఫల్ మండిలో పర్యటించిన ఆయన.. స్థానికంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికుల్ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంలో ఇంతవరకూ ఒక్క అడుగు కూడా పడలేదని ఆరోపించారు.

## రాహుల్ గాంధీతో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ భేటీ




న్యూస్ డెస్క్, 23 ఏప్రిల్ (ఇది కద నిజం): తెలంగాణ రాజకీయాల్లో ఓబీసీ అంశం గత కొంత కాలంగా ప్రధాన అంశంగా మారింది. ఓబీసీలను ప్రసన్నం చేసుకునేందుకు ప్రధాన పార్టీలు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో కులగణన చేపట్టి ఆ లెక్కలను ప్రభుత్వం విడుదల చేసిన నేపథ్యంలో అధికార కాంగ్రెస్ ఈ అంశంలో మరో కీలక ప్రణాళిక రచిస్తున్నట్లు తెలుస్తోంది. రాబోయే ఏఐసీసీ జాతీయ ఓబీసీ సలహా మండలి సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించేలా రాష్ట్ర కాంగ్రెస్ ప్రణాళిక రచిస్తోంది. ఈ మేరకు గురువారం ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అయిన పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ రాబోయే ఏఐసీసీ జాతీయ ఓబీసీ సలహా మండలి సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించాలని కోరగా ఇందుకు రాహుల్ సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు.

## కాళేశ్వరం జడ్జిమెంట్‌పై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం



న్యూస్ డెస్క్, 23 ఏప్రిల్ (ఇది కద నిజం): కాళేశ్వరం ఎత్తిపోతల పథకంపై గతంలో వెలువడిన తీర్పులను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు కీలక తీర్మానం చేశారు. ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక, న్యాయపరమైన అంశాలను అత్యున్నత న్యాయస్థానంలో బలంగా వినిపించాలని ప్రభుత్వం భావిస్తోంది.

## జగన్ ఇంటికి ఒంటిమిట్ట ఆలయ అర్చకులు

### టీటీడీ సీరియస్.. నోటీసులు




**న్యూస్ డెస్క్, 23 ఏప్రిల్ (ఇది కద నిజం):** ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయ అర్చకులపై తిరుమల తిరుపతి దేవస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. నిబంధనలను ఉల్లంఘించి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనకు వేదాశీర్వచనం అందించినందుకు గాను ముగ్గురు అర్చకులకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.

# తెలంగాణలో కొలువుల జాతర



- నెలకో నోటిఫికేషన్ ప్లాన్
- 2500 పోస్టులకు గ్రీన్ సిగ్నల్
- టీజీపీఎస్సీ వేగవంతమైన చర్యలు
- పీసీబీ అసిస్టెంట్ సైంటిస్ట్ నోటిఫికేషన్
- ఏఈ, అగ్రికల్చర్ పోస్టులకు సిద్ధం
- టౌన్ ప్లానింగ్ పోస్టుల భర్తీ
- విద్యాశాఖలో కొత్త అవకాశాలు
- పరీక్షల షెడ్యూల్‌లో మార్పులు
- ఓటీఆర్ అప్‌డేట్ తప్పనిసరి

**న్యూస్ డెస్క్, 23 ఏప్రిల్ (ఇది కద నిజం):** తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ( టీజీపీఎస్సీ ) అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇక నుంచి ప్రతీ నెల ఒక నోటిఫికేషన్ విడుదల చేయాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కసరత్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ఆర్థిక శాఖ క్లియరెన్స్ ఇచ్చిన 2500 ఖాళీలను భర్తీ చేయడానికి చర్యలు చేపట్టింది. టౌన్ ప్లానింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ), అగ్రికల్చర్, ఏఈ, డిప్యూటీ ఈఓ సహా పలు రకాల ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీ అధికారులు ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే కొన్ని పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ రిలీజ్ చేయగా.. మిగతా పోస్టుల భర్తీకి ప్లాన్ చేస్తోంది.

ఇప్పటి నుంచి నోటిఫికేషన్లను జారీ చేయడంలో ఎలాంటి ఆలస్యం చేయకుండా.. అభ్యర్థులు ప్రిపేర్ అయ్యేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కసరత్తులు చేపట్టింది. ఆర్థిక శాఖ క్లియరెన్స్ ఇచ్చిన సుమారు 2,500 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు, పరీక్షల షెడ్యూల్ తయారు చేసే పనిలో టీజీపీఎస్సీ అధికారులు నిమగ్నం అయ్యారు. ఈ నేపథ్యంలోనే చాలా రోజుల తర్వాత తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్-2) పోస్టులను భర్తీ చేసేందుకు ఇటీవలె టీజీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది.


పీసీబీ అసిస్టెంట్ సైంటిస్ట్ పోస్టుల భర్తీకి ఈనెల 27వ తేదీ నుంచి దరఖాస్తులు ప్రారంభం కానున్నాయి. త్వరలోనే అదే విభాగంలోనే మరో 6, 7 రకాల పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చేందుకు కూడా చర్యలు చేపట్టింది. వీటితోపాటు కీలకమైన టౌన్ ప్లానింగ్, అగ్రికల్చర్ ఆఫీసర్లు.. పలు శాఖల్లోని అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ) పోస్టుల భర్తీకి కూడా కమిషన్ అధికారులు దృష్టి సారించారు. ఇక విద్యా శాఖలోనూ డిప్యూటీ ఈఓలు, డైట్ లెక్చరర్లు, బీఈడీ లెక్చరర్ల పోస్టులతో పాటు ఆర్టీసీ, సివిల్ సప్లై విభాగాల్లోని పలు పోస్టుల భర్తీకి అన్ని ఏర్పాట్లు పూర్తిచేస్తున్నారు.

రకరకాల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేయడమే కాకుండా.. పరీక్షలు నిర్వహించడంలోనూ సరికొత్త విధానాన్ని పాటించాలని టీజీపీఎస్సీ నిర్ణయించింది. ఇతర రాష్ట్రస్థాయి ఉద్యోగాలతోపాటు.. యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ వంటి నేషనల్ లెవల్ పరీక్షల తేదీలను దృష్టిలో పెట్టుకుని.. టీజీపీఎస్సీ పరీక్షల షెడ్యూల్‌ను తయారు చేస్తోంది. దీంతో కేంద్ర, రాష్ట్ర ఉద్యోగ పరీక్షలు రాసే నిరుద్యోగులకు.. ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయనుంది.

మిగతాది 2 లో..

## రాష్ట్ర ప్రజలకు తీపికబురు

### ఆర్టీసీలో ఇక అన్నీ ఏసీ బస్సులే!




**న్యూస్ డెస్క్, 23 ఏప్రిల్ (ఇది కద నిజం):** రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు తీపికబురు చెప్పారు. రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతున్నామని, భవిష్యత్తులో ఆర్టీసీలో కేవలం ఏసీ ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే అందుబాటులో ఉంటాయని తెలిపారు. సామాన్యుడికి కూడా విలాసవంతమైన ప్రయాణాన్ని చేరువ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనకాపల్లి లో జరిగిన సభలో ఆయన రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్ ప్రణాళికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.ఏసీ బస్సుల్లో కేవలం డబ్బున్న వారు మాత్రమే ప్రయాణించాలనే నిబంధన ఎక్కడా లేదన్నారు.


## రాష్ట్ర ప్రజలకు అలర్ట్

### కొత్త పెన్షన్లపై కీలక ప్రకటన!




**న్యూస్ డెస్క్, 23 ఏప్రిల్ (ఇది కద నిజం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు అదిరిపోయే శుభవార్త అందింది. కొత్త పెన్షన్లపై కీలక అప్డేట్ వచ్చేసింది. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై, జూన్ 12 తో రెండేళ్లు పూర్తవుతుంది. ఈ నేపథ్యంలో ఏపీ వ్యాప్తంగా కొత్త పెన్షన్లకు దరఖాస్తులను ఆహ్వానించబోతున్నట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది.దీనిపై సర్కార్ అధికారిక ప్రకటన చేస్తే.. దాదాపు పది లక్షల మంది అప్లై చేసుకునే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# రాష్ట్ర ప్రజలకు తీపికబురు.. ఆర్టీసీలో ఇక అన్నీ ఏసీ బస్సులే!



న్యూస్ డెస్క్, 23 ఏప్రిల్ (ఇది కద నిజం): రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు తీపికబురు చెప్పారు. రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతున్నామని, భవిష్యత్తులో ఆర్టీసీలో కేవలం ఏసీ ఎలక్ట్రిక్ బస్సులు మాత్రమే అందుబాటులో ఉంటాయని తెలిపారు. సామాన్యుడికి కూడా విలాసవంతమైన ప్రయాణాన్ని చేరువ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. అనకాపల్లి లో జరిగిన సభలో ఆయన రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్ ప్రణాళికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఏసీ బస్సుల్లో కేవలం డబ్బున్న వారు మాత్రమే ప్రయాణించాలనే నిబంధన ఎక్కడా లేదన్నారు. పేద ప్రజలు కూడా ఎంతో గౌరవంగా, హాయిగా ఏసీ బస్సుల్లో ప్రయాణించాలన్నదే తన కొరిక అని తెలిపారు. ఆ దిశగానే రాబోయే రోజుల్లో ఆర్టీసీలో అన్ని సాధారణ బస్సుల స్థానంలో ఏసీ ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెడతామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించడంలో భాగంగా మౌలిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం దృష్టి పెట్టిందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో 5,000 ఛార్జింగ్ స్టేషన్ల ను ఏర్పాటు చేయబోతున్నట్లుగా ప్రకటించారు. దీంతో కాలుష్యం తగ్గడమే కాకుండా, రవాణా ఖర్చులు కూడా తగ్గుతాయని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహం పెరిగిందని వివరించారు. ఇప్పటి వరకు సుమారు రూ.5.95 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని వెల్లడించారు. ఆ పెట్టుబడులతో దాదాపు 4.76 లక్షల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభించాయని సీఎం చంద్రబాబు తెలిపారు.

# భారత్‌ను నరకంతో పోల్చిన ట్రంప్ HYD ఇరాన్ ఎంబసీ కౌంటర్

న్యూస్ డెస్క్, 23 ఏప్రిల్ (ఇది కద నిజం): తన చర్యలతో స్వదేశంతో పాటు విదేశాలలో తీవ్ర విమర్శలు మూటగట్టుకుంటున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి భారత్‌పై అక్కసు వెళ్లగక్కాడు. తాజాగా ఆయన భారత్‌ను నరకంతో పోల్చాడు. భారత్, చైనా సహా ఇతర దేశాలను నరకాలతో పోలుస్తూ అమెరికన్ రేడియో హోస్ట్ మైఖెల్ సవేజ్ షేర్ చేసిన లేఖను ట్రంప్ రీపోస్టు చేయడం తీవ్ర దుమారం రేగింది. అయితే ఈ వ్యవహారంపై తాజాగా ట్రంప్ కు ఇరాన్ కౌంటర్ ఇచ్చింది. ట్రంప్ చేసిన పోస్టుపై హైదరాబాద్ లోని ఇరాన్ ఎంబసీ ఎక్స్ వేదికగా స్పందించింది. భారత్, చైనా నాగరికతకు పుట్టినిల్లు. నిజానికి నరకం అనేది అక్కడే ఉంది అక్కడి యుద్ధ నేరస్థుడైన అధ్యక్షుడు (ట్రంప్) ఇరాన్‌లోని నాగరికతను పూర్తిగా నాశనం చేస్తానని బెదిరిస్తున్నాడు అని కౌంటర్ ఇచ్చింది. విభజించి పాలించు రూల్ ఉంటుంది. కానీ ట్రంప్ పాలన ఏమీ లేకపోయినా కేవలం విభజన చేస్తున్నాడని ధ్వజమెత్తింది.

# బీజేపీ ఫుల్ సపోర్ట్ ఆర్టీసీ కార్మికులకే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



న్యూస్ డెస్క్, 23 ఏప్రిల్ (ఇది కద నిజం): రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మెకు బీజేపీ పూర్తి మద్దతును ఇస్తుందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. గురువారం సికింద్రాబాద్ పరిధిలోని సీతాఫల్ మండిలో పర్యటించిన ఆయన.. స్థానికంగా ఉన్న అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి అభివృద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆర్టీసీ కార్మికుల్ని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడంలో ఇంతవరకూ ఒక్క అడుగు కూడా పడలేదని ఆరోపించారు. ఆర్టీసీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందని గుర్తుచేశారు. చర్చల ద్వారా సమస్యను కొలిక్కి తెచ్చి సమ్మెను విరమింపజేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇక..స్థానికంగా జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 5,000కు పైగా అంగన్వాడీలను 'సాక్షం అంగన్వాడీలు'గా అప్‌గ్రేడ్ చేస్తున్నామని, వీటిలో ఎల్ఈడీ స్క్రీన్లు, వాటర్ ఫిల్టర్లు వంటి ఆధునిక వసతులు కల్పిస్తున్నామని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు.

మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా రెండోరోజు ఆర్టీసీ కార్మికుల సమ్మె కొనసాగుతోంది. రాణిగంజ్ డిపోల ముందు కార్మికులు ధర్నా చేపట్టగా.. బిఆర్టియూ, బిఆర్ఎస్వీ నాయకులు పాల్గొని వారికి మద్దతు తెలిపారు. డిపోల నుంచి వెళ్తున్న ప్రైవేటు బస్సుల్ని అడ్డుకున్నారు.

# రాహుల్ గాంధీతో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ భేటీ

న్యూస్ డెస్క్, 23 ఏప్రిల్ (ఇది కద నిజం): తెలంగాణ రాజకీయాల్లో ఓబీసీ అంశం గత కొంత కాలంగా ప్రధాన అంశంగా మారింది. ఓబీసీలను ప్రసన్నం చేసుకునేందుకు ప్రధాన పార్టీలు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో కులగణన చేపట్టి ఆ లెక్కలను ప్రభుత్వం విడుదల చేసిన నేపథ్యంలో అధికార కాంగ్రెస్ ఈ అంశంలో మరో కీలక ప్రణాళిక రచిస్తున్నట్లు తెలుస్తోంది. రాబోయే ఏఐసీసీ జాతీయ ఓబీసీ సలహా మండలి సమావేశాన్ని హైదరాబాద్‌లో నిర్వహించేలా రాష్ట్ర కాంగ్రెస్ ప్రణాళిక రచిస్తోంది. ఈ మేరకు గురువారం ఢిల్లీలో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అయిన పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ రాబోయే ఏఐసీసీ జాతీయ ఓబీసీ సలహా మండలి సమావేశాన్ని హైదరాబాద్?లో నిర్వహించాలని కోరగా ఇందుకు రాహుల్ సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో సమగ్ర కులగణన జరిపి అధికారిక సమాచారాన్ని ప్రకటించినట్టుగా రాహుల్ గాంధీకి మహేశ్ కుమార్ గౌడ్ వివరించారు. మహిళ రిజర్వేషన్ల బిల్లులో బీసి రిజర్వేషన్ల అంశాన్ని కూడా జోడించాలని ఈ సందర్భంగ రాహుల్‌కు విజ్ఞప్తి చేశారు.

తాజా పరిణామాలపై కీలక చర్చ:

గురువారర ఢిల్లీలోని 10 జన్‌పథ్‌లో జరిగిన రాహుల్ ను కలిసిన మహేశ్ కుమార్ గౌడ్.. ఈ సందర్భంగా రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలు, అభివృద్ధి, సంక్షేమ పథకాలపై రాహుల్ గాంధీకి వివరించారు. దాదాపు 15 నిమిషాల పాటు జరిగిన సమావేశంలో పలు అంశాలపై ఇరువురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పార్టీ పరంగా జరుగుతున్న ఆర్గనైజేషన్ కార్యక్రమాలను రాహుల్ కు వివరించారు. డీసీసీ అధ్యక్షుల నియామకాలు, జిల్లా కమిటీలు, మండల కమిటీలు, బిఎల్‌లోల నియామకాలు, అనుబంధ సంఘాల నియామకాలు తదితర అంశాలపై సమావేశంలో రాహుల్ గాంధీకి వివరించారు.

# జగన్ ఇంటికి ఒంటిమిట్ట ఆలయ అర్చకులు : టీటీడీ సీరియస్.. నోటీసులు

మొదటి పేజీ తరువాయి



ఆలయ మర్యాదలు, ప్రోటోకాల్‌ను పాటించకుండా వ్యక్తిగత పర్యటనలు చేయడంపై యాజమాన్యం సీరియస్‌గా స్పందించింది.

ఈ నోటీసులపై రెండు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని అర్చకులను టీటీడీ ఆదేశించింది. ఒకవేళ వారు ఇచ్చే సమాధానం సంతృప్తికరంగా లేని పక్షంలో కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. ఆలయ పవిత్రతను, నిబంధనలను కాపాడటంలో ఎటువంటి అలసత్వాన్ని సహించబోమని టీటీడీ వర్గాలు హెచ్చరించాయి.

# రాష్ట్ర ప్రజలకు అలర్ట్..కొత్త పెన్షన్లపై కీలక ప్రకటన!




న్యూస్ డెస్క్, 23 ఏప్రిల్ (ఇది కద నిజం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు అదిరిపోయే శుభవార్త అందింది. కొత్త పెన్షన్లపై కీలక అప్డేట్ వచ్చేసింది. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై, జూన్ 12 తో రెండేళ్లు పూర్తవుతుంది. ఈ నేపథ్యంలో ఏపీ వ్యాప్తంగా కొత్త పెన్షన్లకు దరఖాస్తులను ఆహ్వానించబోతున్నట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. దీనిపై సర్కార్ అధికారిక ప్రకటన చేస్తే.. దాదాపు పది లక్షల మంది అప్లై చేసుకునే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. వితంతు పెన్షన్ కోసం 1.50 లక్షల మంది అర్హులు ఉంటారని తెలుస్తోంది.

10 లక్షలకు పైగా అప్లై చేసుకునే ఛాన్స్

ప్రస్తుతం పెన్షన్ తీసుకునే భర్త చనిపోతే, స్పౌజ్ కేటగిరీలో వెంటనే భార్యకు పెన్షన్ ఇస్తున్నారు. అలాగే పెన్షన్ అందని భర్త చనిపోతే, వెంటనే వితంతు కేటగిరిలో పెన్షన్ ఇచ్చేందుకు కూడా సర్కార్ రంగం సిద్ధం చేస్తోంది. అదే సమయంలో తప్పుడు పత్రాలు సమర్పించి పెన్షన్ తీసుకుంటున్న వారిపై కూడా చర్యలకు పూనుకుంటోంది. అలాంటి తప్పుడు పెన్షన్ల ఏరివేత కార్యక్రమాన్ని ఇప్పటికే ప్రారంభించింది కూటమి సర్కార్. న్యాయబద్ధంగా అర్హులైన వాళ్లకు మాత్రమే పెన్షన్ ఇవ్వాలన్న లక్ష్యంతో ముందుకు వెళ్తోంది.

# నేటి నుంచి స్కూళ్లకు వేసవి సెలవులు



న్యూస్ డెస్క్, 23 ఏప్రిల్ (ఇది కద నిజం): తెలంగాణ, ఏపీలోని పాఠశాల విద్యార్థులకు వేసవి సెలవులు వచ్చేశాయి. 2026 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం ప్రకటించిన క్యాలెండర్ ప్రకారం నేటి నుంచి ఎండాకాలం సెలవులు మొదలయ్యి, బళ్ళు మూతపడనున్నాయి. ఏప్రిల్ 24 నుండి ప్రారంభం కానున్న ఈ సెలవులు జూన్ 11 వరకు, అంటే దాదాపు 48 రోజుల పాటు కొనసాగనున్నాయి .గురువారం పాఠశాలలకు చివరి పని దినం కావడంతో విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన ప్రోగ్రెస్ రిపోర్ట్స్ అందించారు. కాగా వేసవి సెలవులు కేవలం ప్రభుత్వ పాఠశాలలకే కాకుండా, అన్ని ప్రైవేటు, ఎయిడెడ్ విద్యా సంస్థలకు కూడా వర్తిస్తాయని విద్యాశాఖ స్పష్టం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు నిర్వహించాలని చూస్తే ఆయా పాఠశాలల మీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసింది. ఇక ఎండలు విపరీతంగా ఉన్న కారణంగా పిల్లలు మధ్యాహ్నం పూట బయటికి వెళ్లకుండా, అలాగే ఈత కోసం బావులు, చెరువుల వద్దకు వెళ్లకుండా చూసుకోవాలని అధికారులు తల్లిదండ్రులకు సూచిస్తున్నారు.

# తెలంగాణలో కొలువుల జాతర నెలకో నోటిఫికేషన్ ప్లాన్



న్యూస్ డెస్క్, 23 ఏప్రిల్ (ఇది కద నిజం): తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ కోసం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) అధికారులు చర్యలు చేపడుతున్నారు. ఇక నుంచి ప్రతీ నెల ఒక నోటిఫికేషన్ విడుదల చేయాలని నిర్ణయించారు. రాష్ట్రవ్య?ప్తంగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి కసరత్తు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ ఆర్థిక శాఖ క్లియరెన్స్ ఇచ్చిన 2500 ఖాళీలను భర్తీ చేయడానికి చర్యలు చేపట్టింది. టౌన్ ప్లానింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ), అగ్రికల్చర్, ఏఈ, డిప్యూటీ ఈఓ సహా పలు రకాల ఉద్యోగాల భర్తీకి టీజీపీఎస్సీ అధికారులు ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే కొన్ని పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ రిలీజ్ చేయగా.. మిగతా పోస్టుల భర్తీకి ప్లాన్ చేస్తోంది.

ఇప్పటి నుంచి నోటిఫికేషన్లను జారీ చేయడంలో ఎలాంటి ఆలస్యం చేయకుండా.. అభ్యర్థులు ప్రిపేర్ అయ్యేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు కసరత్తులు చేపట్టింది. ఆర్థిక శాఖ క్లియరెన్స్ ఇచ్చిన సుమారు 2,500 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు, పరీక్షల షెడ్యూల్ తయారు చేసే పనిలో టీజీపీఎస్సీ అధికారులు నిమగ్నం అయ్యారు. ఈ నేపథ్యంలోనే చాలా రోజుల తర్వాత తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ సైంటిస్ట్ (అనలిస్ట్ గ్రేడ్-2) పోస్టులను భర్తీ చేసేందుకు ఇటీవలె టీజీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది.

పీసీబీ అసిస్టెంట్ సైంటిస్ట్ పోస్టుల భర్తీకి ఈనెల 27వ తేదీ నుంచి దరఖాస్తులు ప్రారంభం కానున్నాయి. త్వరలోనే అదే విభాగంలోనే మరో 6, 7 రకాల పోస్టులకు నోటిఫికేషన్ ఇచ్చేందుకు కూడా చర్యలు చేపట్టింది. వీటితోపాటు కీలకమైన టౌన్ ప్లానింగ్, అగ్రికల్చర్ ఆఫీసర్లు.. పలు శాఖల్లోని అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ) పోస్టుల భర్తీకి కూడా కమిషన్ అధికారులు దృష్టి సారించారు. ఇక విద్యా శాఖలోనూ డిప్యూటీ ఈఓలు, డైట్ లెక్చరర్లు, బీఈడీ లెక్చరర్ల పోస్టులతో పాటు ఆర్టీసీ, సివిల్ సప్లై విభాగాల్లోని పలు పోస్టుల భర్తీకి అన్ని ఏర్పాట్లు పూర్తిచేస్తున్నారు.

రకరకాల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు జారీ చేయడమే కాకుండా.. పరీక్షలు నిర్వహించడంలోనూ సరికొత్త విధానాన్ని పాటించాలని టీజీపీఎస్సీ నిర్ణయించింది. ఇతర రాష్ట్రస్థాయి ఉద్యోగాలతోపాటు.. యూపీఎస్సీ, ఎస్ఎస్‌సీ వంటి నేషనల్ లెవల్ పరీక్షల తేదీలను దృష్టిలో పెట్టుకుని.. టీజీపీఎస్సీ పరీక్షల షెడ్యూల్‌ను తయారు చేస్తోంది. దీంతో కేంద్ర, రాష్ట్ర ఉద్యోగ పరీక్షలు రాసే నిరుద్యోగులకు.. ఎలాంటి ఇబ్బంది లేకుండా చేయనుంది.

ఇక వన్ టైం రిజిస్ట్రేషన్ (ఓటీఆర్) అప్‌డేట్ చేయాలని ఇప్పటికే టీజీపీఎస్సీ పేర్కొన్నా.. చాలామంది నిరుద్యోగులు మాత్రం చేసుకోకపోవడం గమనార్హం. తెలంగాణలో సుమారు 30 లక్షల మంది ఓటీఆర్ కలిగి ఉండగా.. వారిలో 12 లక్షల మంది మాత్రమే రెగ్యులర్‌గా పలు పరీక్షలకు దరఖాస్తు చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఓటీఆర్ అప్‌డేట్ చేసుకోవాలని.. అందుకు గడువు 2 సార్లు పెంచినా ఇప్పటికీ కేవలం 6 లక్షల మంది మాత్రమే అప్‌డేట్ చేసుకున్నట్టు టీజీపీఎస్సీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలనే కొత్త ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలంటే అభ్యర్థులు తప్పనిసరిగా ఓటీఆర్ అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపాయి.

# కాళేశ్వరం జడ్జిమెంట్‌పై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం



న్యూస్ డెస్క్, 23 ఏప్రిల్ (ఇది కద నిజం): కాళేశ్వరం ఎత్తిపోతల పథకంపై గతంలో వెలువడిన తీర్పులను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ మేరకు కీలక తీర్మానం చేశారు. ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక, న్యాయపరమైన అంశాలను అత్యున్నత న్యాయస్థానంలో బలంగా వినిపించాలని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం రేపిన కాళేశ్వరం ప్రాజెక్టు కేసు వ్యవహారంలో ఇటీవలే హైకోర్టు ఊహించని తీర్పునిచ్చింది. ఈ కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కు హైకోర్టులో భారీ ఊరట లభించిన విషయం తెలిసిందే. ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా కేసీఆర్ పై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని కోర్టు తేల్చింది. ఆయనతో పాటు.. ఆరోపణలు ఎదుర్కొంటోన్న మాజీ మంత్రి హరీష్ రావు, ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్, ఎస్ కే జోషిలకు కూడా ఈ కేసులో ఊరట లభించింది. ఈ క్రమంలోనే హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించనున్నట్లు తెలుస్తోంది. అలాగే.. ప్రాజెక్టు రీ డిజైనింగ్, ఖర్చు, పర్యావరణ అనుమతుల విషయంలో ఎదురవుతున్న చిక్కులు తొలగించుకోవడమే లక్ష్యంగా పిటిషన్ వేయనున్నారు.

# ఓటెత్తిన బెంగాల్, తమిళనాడు ప్రజలు.. రికార్డుస్థాయిలో పోలింగ్



న్యూస్ డెస్క్, 23 ఏప్రిల్ (ఇది కద నిజం): తమిళనాడు, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో గురువారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ భారీ స్థాయిలో నమోదైంది. తమిళనాడులో మొత్తం 234 నియోజకవర్గాలకు ఒకే విడతలో పోలింగ్ జరగ్గా, బెంగాల్‌లో సగానికి పైగా స్థానాలకు నేడు పోలింగ్ నిర్వహించారు. సాయంత్రం 5 గంటల సమయానికి తమిళనాడులో 82.24 శాతం, బెంగాల్‌లో 3.6 కోట్ల మంది ఓటర్లకు గాను ఏకంగా 90 శాతం పోలింగ్ నమోదై రికార్డు సృష్టించింది.

గురువారం పశ్చిమ బెంగాల్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ ఉత్కంఠ భరితంగా సాగింది. అధికార తృణమూల్ కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తల మధ్య పలు చోట్ల చెదురుమొదురు ఘర్షణలు చోటుచేసుకున్నప్పటికీ, ఓటర్లు భారీగా తరలివచ్చారు. ముర్షిదాబాద్‌లో హుమాయున్ కబీర్‌కు చెందిన ఏజేయూపీ, తృణమూల్ మద్దతుదారుల మధ్య ఘర్షణలు జరగ్గా, దక్షిణ దినాజ్‌పూర్ జిల్లాలో ఒక బీజేపీ అభ్యర్థిపై దాడి జరిగినట్లు ఆరోపణలు వచ్చాయి.

మరోవైపు, తమిళనాడులో మొత్తం 234 నియోజకవర్గాలకు ఒకే విడతలో ప్రశాంతంగా పోలింగ్ సాగింది. అధికార డీఎంకే, ఏఐఏడీఎంకే-బీజేపీ కూటమి, నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీల మధ్య ముక్కోణపు పోటీ నెలకొంది. బెంగాల్‌లో టీఎంసీ, బీజేపీ మధ్యే ప్రధాన పోరు ఉండగా, నామినేషన్ల సమయంలో లక్షలాది మంది ఓటర్ల పేర్ల తొలగింపు అంశంపై మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ.. కేంద్ర ప్రభుత్వంపై, ఎన్నికల కమిషన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది.

జంగిల్ రాజ్ పాలనకు అంతం..

ముర్షిదాబాద్‌లో హుమాయున్ కబీర్ కాన్వాయ్‌ను టీఎంసీ మద్దతుదారులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. పరిస్థితిని అదుపు చేసేందుకు పోలీసులు లాఠీచార్జ్ చేయాల్సి వచ్చింది. అలాగే కుమార్‌గంజ్ బీజేపీ అభ్యర్థి సువేందు సర్కార్‌పై టీఎంసీ కార్యకర్తలు భౌతిక దాడికి పాల్పడ్డారని ఆరోపణలు వచ్చాయి. కొన్ని చోట్ల ఈవీఎంలపై బీజేపీ గుర్తుపై సిరా పూయడంతో పోలింగ్‌కు స్వల్ప అంతరాయం కలిగింది. ఇదే సమయంలో నాడియాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. బెంగాల్‌లో 15 ఏళ్ల టీఎంసీ 'జంగిల్ రాజ్' పాలన అంతం కాబోతోందని, భారీ పోలింగ్ బీజేపీ విజయాన్ని సూచిస్తోందని ధీమా వ్యక్తం చేశారు.

వారి గెలుపు ఓటములపైనే దృష్టి

తమిళనాడు రాజకీయాల్లో ఈసారి ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తన పరిపాలనకు ఈ ఎన్నికలను ఒక రెఫరెండంగా భావిస్తుండగా, ఎడప్పాడి పళనిస్వామి నేతృత్వంలోని ఏఐఏడీఎంకే తిరిగి పుంజుకోవాలని చూస్తోంది. అయితే.. అందరి దృష్టి స్టార్ హీరో విజయ్ పైన ఉంది. ఆయన తిరుచిరాపల్లి ఈస్ట్, పెరంబూర్ నుండి పోటీ చేస్తూ తన రాజకీయ అరంగేట్రం చేస్తున్నారు. నందిగ్రామ్‌లో సువేందు అధికారి, కోలత్తూర్‌లో ఎంకే స్టాలిన్, ఎడప్పాడిలో పళనిస్వామి వంటి దిగ్గజాల గెలుపోటములు ఈ ఎన్నికల్లో కీలకంగా మారనున్నాయి..

# ఆర్టీసీ సమ్మెపై కీలక పరిణామం.. సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు




న్యూస్ డెస్క్, 23 ఏప్రిల్ (ఇది కద నిజం): ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. వాళ కేబినెట్ భేటీలో ఆర్టీసీ సమ్మెపై చర్చ జరిగింది. ఆర్టీసీ కార్మికులు ఎలాంటి తొందర పాటు నిర్ణయాలు తీసుకోవద్దని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రాణాలు తీసుకోవడం వల్ల సమస్య పరిష్కారం కాదని. .కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో దృష్టి పెట్టిందని సీఎం ప్రకటించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నేతృత్వంలోని మంత్రుల బృందం రేపు ఆర్టీసీ కార్మిక సంఘాల నాయకులను చర్చలకు ఆహ్వానించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. కార్మికుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని సీఎం స్పష్టం చేశారు.

# ప్రేమ పేరుతో మోసం.. బాలుడి పై పోక్సో కేసు




న్యూస్ డెస్క్, 23 ఏప్రిల్ (ఇది కద నిజం): ప్రేమ పేరుతో మోసం చేసిన మైనర్ బాలుడి పై పోక్సో కేసు నమోదు అయింది. ఈ ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్ స్పెక్టర్ రవిబాబు తెలిపిన వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లాకు చెందిన మైనర్ బాలుడు వనస్థలిపురం నివసిస్తున్న బీహార్ కి చెందిన ఓ బాలికను ప్రేమతో వంచించి మోసం చేసినట్టు ఫిర్యాదు అందింది. ఈ ఘటన పై కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. గురువారం కోర్టులో హాజరు పరిచారు. అనంతరం జువైనల్ హోం కి తరలించారు. కేసు దర్యాప్తు కొనసాగుతోందని సీఐ తెలిపారు.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
శుక్రవారం 24-04-2026

# అధికారుల నిర్లక్ష్యానికి నిరుపేద బలి

- అధికారుల మాట నమ్మి ఇల్లు కూల్చుకుని బాల బోయి నిరాశ్రయుడయ్యారు
- ఇందిరమ్మ ఇల్లు కట్టమని చెప్పి, ఇప్పుడు నిధులు రావంటూ అధికారులు చేతులెత్తేశారు
- సరైన పరిశీలన లేకుండా అనుమతి ఇచ్చి బాధితుడిని అప్పుల పాలు చేశారు
- ఉన్న ఇల్లు పోయి, బేస్‌మెంట్ ఖర్చులతో బాధితుడు రోడ్డున



ఇది కద నిజం, నిజామాబాద్, ఏప్రిల్ 23: అధికారుల బాధ్యతారాహిత్యం ఒక నిరుపేద కుటుంబాన్ని నట్టేట ముంచింది. నిజామాబాద్ జిల్లా పిట్లం మండలం బండపల్లి గ్రామానికి చెందిన గుల బాల బోయి (తండ్రి: సంఘ బోయి) అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఉన్న నివాసాన్ని కోల్పోయి, ప్రస్తుతం నిరాశ్రయుడిగా మారారు. గతంలో ఒక రేకుల షెడ్డులో నివసించే బాల బోయికి, అధికారులు 'ఇందిరమ్మ ఇల్లు' మంజూరైనట్లు ప్రొసీడింగ్ కాపీని అందజేశారు. అధికారుల మాట నమ్మి, కొత్త ఇల్లు నిర్మించుకోవాలనే ఆశతో ఉన్న రేకుల షెడ్డును కూల్చివేసి, అప్పులు చేసి మరి పిల్లర్లు వేసి బేస్‌మెంట్ వరకు నిర్మాణాన్ని పూర్తి చేశారు. అయితే, బిల్లుల కోసం అధికారులను సంప్రదించగా బాధితుడికి చేదు అనుభవం ఎదురైంది. గతంలోనే ఈ ఇంటికి స్లాబ్ వరకు రుణం మంజూరైందని, ఇప్పుడు ఎలాంటి నిధులు రావని అధికారులు నిర్దాక్షిణ్యంగా సమాధానం ఇచ్చారు. క్షేత్రస్థాయిలో కనీస పరిశీలన చేయకుండా ప్రొసీడింగ్ కాపీ ఇచ్చి, ఇప్పుడు చేతులెత్తేయడంపై బాధితుడు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "ఉన్న ఇంటిని కూల్చి రోడ్డున పడ్డాక, ఇప్పుడు నిధులు రావని చెప్పడం ఎంతవరకు సమంజసం?" అని ఆయన అధికారులను ప్రశ్నిస్తున్నారు. అధికారుల పొరపాటుకు తాను బలైపోయానని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు మానవతా దృక్పథంతో స్పందించి తనకు న్యాయం చేయాలని బాధితుడు కన్నీటి పర్యంతమవుతూ డిమాండ్ చేస్తున్నారు.

# రాజేంద్రనగర్‌లో 141వ మేడే గోడ పత్రిక ఆవిష్కరణ




ఇది కద నిజం,రాజేంద్రనగర్: రాజేంద్రనగర్ మండల కేంద్రంలోని చింతల్‌మెట్ అడ్డాలో AITUC మండల సమితి ఆధ్వర్యంలో 141వ మేడే గోడ పత్రికను ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు ఎండి సలీం, ప్రధాన కార్యదర్శి సయ్యద్ కాజా, సీపీఐ చింతల్‌మెట్ శాఖ కార్యదర్శి ఎండి సాబీర్ పాల్గొని గోడ పత్రికను విడుదల చేశారు. కార్మికుల హక్కుల కోసం, మేడే స్ఫూర్తిని చాటిచెప్పేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. ఈ ఆవిష్కరణలో కార్యాలయ కార్యదర్శి జి. సత్యం, ఏఐటీయూసీ మండల నాయకులు హుస్సేన్, మోహన్ రాజు తదితరులు పాల్గొని మేడే ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# రాజమండ్రి గడ్డపై ఇరాన్ దౌత్యవేత్తకు 'బాహుబలి' స్వాగతం



రాజమండ్రి (ఇది కద నిజం)ఏప్రిల్ :23..అగ్రరాజ్యం అమెరికాకే ముచ్చమటలు పట్టిస్తూ.. ఎనలేని ఆత్మవిశ్వాసం, ధైర్యసాహసాలతో ప్రపంచం దృష్టిని తనవైపు తిప్పుకుంటున్న దేశం ఇరాన్! ఆ దేశ దౌత్యవేత్త (భారత్) జనాబ్ డాక్టర్ అబ్దుల్ మజీద్ హకీమ్ ఇలాహీ గారు గురువారం రాజమండ్రి విచ్చేశారు.

రాజమండ్రిలోని మస్జిద్-ఎ-జహేరా వద్ద జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొనడం నగరంలో ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. ఈ సందర్భంగా మన 'సురుచి' PRO వర్మ ఆయనకు జేజేలు పలుకుతూ ఘన స్వాగతం పలికారు.

గోదావరి జిల్లాల ఆతిథ్యానికి ప్రతీకగా.. సురుచి వారి ప్రసిద్ధ 'బాహుబలి కాజా' ను, కమ్మని మిఠాయిలను దౌత్యవేత్తకు బహుమతిగా అందించారు. ఆ కానుకలను డాక్టర్ అబ్దుల్ మజీద్ గారు ఎంతో ఆత్మీయంగా, చిరునవ్వుతో స్వీకరించారు. ప్రపంచ వేదికపై గంభీరంగా ఉండే ఇరాన్ ప్రతినిధికి.. మన రాజమండ్రి అందించిన తీయని ఆతిథ్యం ఇది!

# నాదెండ్ల భాస్కర్ రావు అంత్యక్రియలు పూర్తి



హైదరాబాద్ (ఇది కద నిజం ): ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో ఒక శకం ముగిసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కర్ రావు (91) గురువారం హైదరాబాద్‌లో కన్నుమూశారు. గత కొంతకాలంగా వయోభారంతో బాధపడుతున్న ఆయన, జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలియగానే తెలుగు రాష్ట్రాల రాజకీయ ప్రముఖులు, అభిమానులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నాదెండ్ల మృతి పట్ల పలువురు నేతలు సంతాపం ప్రకటిస్తూ, ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

భాస్కర్ రావు పార్థివ దేహాన్ని సందర్శకుల నివాళుల కోసం ఆయన నివాసంలో ఉంచారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన ముఖ్యమంత్రులు, మంత్రులు, విపక్ష నేతలు మరియు వివిధ రంగాల ప్రముఖులు ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన నాదెండ్ల, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంలో మరియు ఉమ్మడి రాష్ట్ర రాజకీయ పరిణామాల్లో కీలక పాత్ర పోషించారని ఈ సందర్భంగా ప్రముఖులు కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

అనంతరం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో నాదెండ్ల భాస్కర్ రావు అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో నిర్వహించారు. ఆయన కుమారులు అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. పార్టీలకు అతీతంగా తరలివచ్చిన నేతలు, కార్యకర్తల అశ్రు నయనాల మధ్య ఆయన అంతిమయాత్ర సాగింది. 1984లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన ఆయన, లాయర్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించి రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత ప్రభావవంతమైన నేతగా ఎదిగారు. ఆయన మరణం తెలుగు రాజకీయాలకు తీరని లోటుగా మిగిలిపోయింది.

# గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో వార్షిక వేడుకలు

### ప్రతిభ చాటిన విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించిన అధ్యాపకులు


నెల్లూరు జిల్లా రాపూరు(ఇది కద నిజం):-నెల్లూరు జిల్లా రాపూరులోని ప్రైవేట్ విద్యా సంస్థ గుడ్ షెఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో వార్షికోత్సవ వేడుకలు మరియు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బులతూ జూన్ నుండి ఏప్రిల్ వరకు పాఠశాలలో జరిగిన విద్యా, క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారిని ప్రోత్సహించడమే ఈ జెమ్స్ మహోత్సవం ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. విద్యా విభాగంతో పాటు కరిక్యులర్ యాక్టివిటీస్, స్పోర్ట్స్ మీట్ మరియు ఒలింపియాడ్ ప్రోగ్రామ్స్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఈ సందర్భంగా అవార్డులు అందజేసి సత్కరించినట్లు తెలిపారు.





యూకేజీ పూర్తి చేసుకుని ఒకటో తరగతిలోకి ప్రవేశిస్తున్న చిన్నారులకు, అలాగే ఐదవ తరగతి పూర్తి చేసి ఆరో తరగతిలోకి అడుగుపెడుతున్న విద్యార్థులకు ప్రత్యేకంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. విద్యార్థుల అద్భుత ప్రదర్శన, ఉపాధ్యాయుల కృషి మరియు తల్లిదండ్రుల సహకారం వల్లే ఈ వార్షికోత్సవ వేడుకలు ఇంత విజయవంతంగా జరిగాయని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ విద్యా సంస్థ అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు...

# అమరావతి హరిత నగరంగా మార్చాలి



అమరావతి ,ఇది కద నిజం ఏప్రిల్ 23 : అమరావతి ప్రాంతాలంగా మార్చాల్సిన బాధ్యత సి ఆర్ డి ఐపోయిన వారి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అధికారులు మంత్రులతో సిఆర్డీఏ సమావేశాన్ని ఈరోజు సీఎం చంద్రబాబు నాయుడు ఉండవల్లిలో నిర్వహించారు. రాజధాని నిర్మాణంలో వివిధ ప్రతిపాదనలపై సీఆర్డీఏ అథారిటీ సమావేశంలో చర్చలో అమరావతిని హరిత, నీలి నగరంగా లివబుల్ సిటీగా నిర్మించాలని, బిట్స్ పిలాని లాంటి ప్రతిష్టాత్మక విద్యా సంస్థల క్యాంపస్‌లతో అమరావతి నగరం కీలకమైన విద్యా కేంద్రంగా నిలుస్తుందని సీఎం చంద్రబాబు అన్నారు. ఏపీలో మళ్లీ పెట్టుబడులపై విశ్వాసం వచ్చిందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

అందుకే రెన్యూ ఎనర్జీ లాంటి సంస్థలు ఇంగాట్ సోలార్ వేఫర్ ఉత్పత్తికి అనకాపల్లిలో యూనిట్ ఏర్పాటు చేస్తోందన్న విషయాన్ని సీఎం గుర్తు చేశారు. రాజధానిని అనుసంధానిస్తూ కృష్ణానదిపై నిర్మించే బ్రిడ్జిని ఐకానిక్‌గా నిర్మించాలని సీఎం సూచించారు.

# నల్గొండలో కార్మికుడి ఆత్మహత్యాయత్నం.. తోటి సిబ్బంది అప్రమత్తతతో తప్పిన ప్రమాదం!



నల్గొండ (ఇది కద నిజం): తెలంగాణలో ఆర్టీసీ సమ్మె ఉధృతమవుతున్న తరుణంలో నల్గొండ జిల్లా కేంద్రంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. నల్గొండ ఆర్టీసీ డిపోలో పనిచేస్తున్న రావుల వెంకన్న అనే కార్మికుడు మనస్తాపంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం తీవ్ర కలకలం రేపింది. గత కొన్ని రోజులుగా సమ్మె నేపథ్యంలో నెలకొన్న అనిశ్చితి, ఆర్థిక ఇబ్బందులు మరియు భవిష్యత్తుపై ఆందోళనతో ఆయన ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. డిపో ప్రాంగణంలోనే ఆత్మహత్యకు ప్రయత్నించిన వెంకన్నను గమనించిన తోటి కార్మికులు వెంటనే స్పందించారు.

వెంకన్న ఆత్మహత్యాయత్నాన్ని గమనించిన తోటి సిబ్బంది క్షణాల్లో అప్రమత్తమై ఆయనను అడ్డుకున్నారు. వెంటనే ఆయనను సమీపంలోని ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించడంతో త్రుటిలో ప్రాణాపాయం తప్పింది. ఈ ఘటనతో డిపో వద్ద ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కార్మికుల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం స్పందించడం లేదని, తక్షణమే చర్చలు జరిపి తమ సమస్యలు పరిష్కరించాలని తోటి కార్మికులు డిమాండ్ చేశారు. కార్మికుల ఆవేదనను అర్థం చేసుకుని ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని, ఇలాంటి అవాంఛనీయ ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కార్మిక సంఘాల నేతలు కోరుతున్నారు.

ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు డిపో వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఆర్టీసీ కార్మికులు ఎవరూ తొందరపడి ప్రాణాలు తీసుకోవద్దని, సమస్య ఏదైనా చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని అధికారులు మరియు తోటి కార్మిక నేతలు విజ్ఞప్తి చేస్తున్నారు. రేపు ప్రభుత్వం మంత్రుల కమిటీతో చర్చలు జరపనున్న నేపథ్యంలో, ఇటువంటి ఘటన జరగడం సమ్మె తీవ్రతకు అద్దం పడుతోంది. ప్రస్తుతం వెంకన్న ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ వార్త జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ కార్మికుల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# తర్లువాడ రైతులకు అండగా నిలిచిన సిపిఎం నాయకులు



ఆనందపురం, ఇది కద నిజం : ఆనందపురం మండలం తర్లువాడ గ్రామంలో ఏర్పాటు కానున్న గూగుల్ డేటా సెంటర్ నేపథ్యంలో రైతులను పరామర్శించేందుకు వెళ్లిన సిపిఎం నాయకులను గురువారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల సిపిఎం ఆధ్వర్యంలో భూములు కోల్పోయిన రైతులకు సరైన నష్టపరిహారం చెల్లించిన తర్వాతే గూగుల్ డేటా సెంటర్ పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తర్లువాడ గ్రామంలో పోలీసులు భారీగా మోహరించి, గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని సమాచారం.




రైతులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలతో సిపిఎం బృందం ను పోలీసులు అనుమతించకుండా అడ్డుకున్నారు. రైతులతో ఎటువంటి సమావేశం నిర్వహించనీయకుండా సిపిఎం నాయకులను బలవంతంగా అదుపులోకి తీసుకుని, జీపుల్లో ఆనందపురం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అదుపులోకి తీసుకున్న వారిలో సిఐటియు భీమిలి డివిజన్ కార్యదర్శి ఆర్.ఎస్.ఎన్. మూర్తి తదితరులు ఉన్నారు. సుమారు వందమంది పోలీసులతో సిపిఎం బృందాన్ని చుట్టుముట్టి, గూగుల్ డేటా సెంటర్ ప్రాంతం వరకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

ఈ సందర్భంగా గంగారావు, ఆర్.ఎస్.ఎన్. మూర్తి మాట్లాడుతూ, రైతులతో మాట్లాడే అవకాశాన్ని కూడా ఇవ్వకుండా అడ్డుకోవడం ప్రజాస్వామ్య హక్కుల ఉల్లంఘన అని విమర్శించారు. బలవంతపు అరెస్టులు చేయడం తగదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అవంతి కళాశాలలో పాలిటెక్నిక్ పరీక్ష కేంద్రానికి ఉచిత బస్సు సౌకర్యం




భీమిలి, ఇది కద నిజం : తగరపువలస - అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 25 వ తేదీన జరగబోయే ( పాలిటెక్నిక్ ) ఎంట్రన్స్ పరీక్ష కోసం అవంతి కళాశాలల ఛైర్మన్, మాజీ మంత్రివర్యులు గౌరవనీయులైన శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు ( అవంతి ) గారు పోలిటెక్నిక్ పరీక్ష వ్రాసే విద్యార్థులు కోసము తగరపువలస, అవంతి కళాశాలలో పాలిటెక్నిక్ పరిక్ష కేంద్రానికి ఉచిత బస్సు సౌకర్యమును కల్పిస్తున్నారు. విజయనగరం, విశాఖపట్నం, ఆనందపురం పరిసర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బస్సు డ్రైవర్స్ ఈశ్వరరావు -- ( బస్ నం. 14 ) 79977 59839, మేఘాలరావు -- ( బస్ నం . 15 ) 99855 70078 హనుమంతవాక, విశాఖపట్నం ఉదయం 07:30 మరియు 08:00 గంటలకు, శంకరరావు -- (బస్ నం . 05 ) 94909 39889 విజయనగరం ఉదయం 07:30 గంటలకు బస్సులు బయలుదేరుతాయని అలాగే మరిన్ని వివరాలకు పైన తెలిపిన ఫోన్ నంబర్లను సంప్రదించాలని తెలిపారు.





## మేము విడిగా ఉన్నా కూడా హ్యాపీయే



టాలీవుడ్, బాలీవుడ్ స్టార్ హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్, నటుడు-నిర్మాత జాకీ భగ్నానీని ఫిబ్రవరి 21, 2024న గోవాలో వీరి వివాహం అత్యంత వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. అయితే, పెళ్లయిన ఏడాది దాటినా ఈ జంట తమ వైవాహిక బంధాన్ని ఒక కొత్త కోణంలో చూస్తున్నారు. సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా గడుపుతున్న ఈ జంట.. తాజాగా.. ఓ యూట్యూబ్ ఇంటర్వ్యూలో జాకీ భగ్నానీ తమ బంధం గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జాకీ మాట్లాడుతూ.. "మేము పెళ్లి చేసుకున్నాం, భార్యాభర్తలం. కానీ మా బంధాన్ని ఒక 'సిట్యుయేషన్ షిప్'గా పిలుచుకోవడం నాకు నచ్చుతుంది. అంటే, మేము ఒకరికొకరు ఎక్స్‌క్లూజివ్‌గా ఉంటాం, కానీ మా మధ్య ఉండే స్వేచ్ఛాభరితమైన స్నేహం ఎప్పటికీ మారదు" అని చెప్పారు.


ఏదైనా విషయం గురించి రకుల్‌తో ఎంతటి విషయమైనా దాచుకోకుండా మాట్లాడగలగడమే ఈ బంధం వెనుక ఉన్న అసలైన బలం అని ఆయన తెలిపారు. ఇక రకుల్ మాట్లాడుతూ.. "మేమిద్దరం ఒకరి జీవితంలో ఉన్న శూన్యాన్ని నింపుకోవడానికి పెళ్లి చేసుకోలేదు. మేమిద్దరం విడిగా కూడా చాలా సంతోషంగా ఉంటాం. నన్ను ఎవరూ హాలిడేకి తీసుకెళ్లలేదని బాధపడే టైప్ నేను కాదు, నేను నా హాలిడేని నేనే ప్లాన్ చేసుకోగలను. ఇద్దరం కలిసి ఉన్నప్పుడు ఆ సంతోషం ఇంకా రెట్టింపు అవుతుంది, అంతే" అని చెప్పారు. జాకీ తన భార్యతో ఉన్న పారదర్శకత గురించి మాట్లాడుతూ.. "నాకు మాజీ ప్రియురాళ్ల నుంచి ఫోన్ వచ్చినా, రకుల్ పక్కనే ఉన్నప్పుడు నేను స్పీకర్ ఆన్ చేసే మాట్లాడతాను. దాచడం లేదు కాబట్టి, నాకు ఎక్కడా ఊపిరి ఆడని పరిస్థితి ఉండదు. నిజాయితీగా ఉన్నప్పుడు బంధం చాలా తేలికగా ఉంటుంది" అని వెల్లడించారు. మూడేళ్ల పాటు ప్రేమలో ఉన్న ఈ జంట, ఫిబ్రవరి 2024లో గోవాలోని ITC గ్రాండ్ హోటల్‌లో సిక్కు (ఆనంద్ కారజ్) సింధీ పద్ధతుల్లో రెండు వేర్వేరు సంప్రదాయాల్లో వివాహం చేసుకున్నారు. పెళ్లిలో పింక్-పీచ్ లెహంగాలో రకుల్ చాలా అందంగా కనిపించగా, వీరి పెళ్లి ఫోటోలు అప్పట్లో సోషల్ మీడియాను షేక్ చేశాయి. పారదర్శకత, స్నేహం, ఒకరిపై ఒకరికి ఉన్న గౌరవంతో ఈ జంట తమ వైవాహిక జీవితాన్ని కొత్త తరహాలో ఎంజాయ్ చేస్తోంది.

## భారీ షెడ్యూల్‌కు సిద్ధమైన 'రౌడీ జనార్ధన'




టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ ప్రస్తుతం రవి కిరణ్ కోలా దర్శకత్వంలో రూపొందుతున్న 'రౌడీ జనార్ధన' అనే భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ మూవీలో హీరోగా నటిస్తున్నాడు. ఇందులో కీర్తి సురేష్ హీరోయిన్‌గా కనిపించనుండగా, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత దిల్ రాజు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీ నుండి కొంతకాలం క్రితం ఓ గ్లింప్స్ వీడియోను విడుదల చేయగా, అది ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. ఈ చిన్న వీడియోతో ఈ సినిమాపై అంచనాలు కూడా తారాస్థాయికి చేరిపోయాయి. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ చాలా వరకు పూర్తి అయింది. ఈ మూవీ యొక్క నెక్స్ట్ షెడ్యూల్‌ను మే చివరిలో రామోజీ ఫిలిం సిటీలో ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ షెడ్యూల్ చాలా రోజులు ఉండనున్నట్లు సమాచారం. ఇందులో ఒక యాక్షన్ సన్నివేశంతో పాటు సాంగ్‌ను కూడా చిత్రీకరించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకునేలా రూపొందించినట్లు తెలుస్తుంది. అలాగే ఇందులో భారీ యాక్షన్ సన్నివేశాలు ఉండబోతున్నట్లు సమాచారం. ఇక విజయ్ దేవరకొండ ప్రస్తుతం 'రౌడీ జనార్ధన'తో పాటు 'రణబాలి' చిత్రంలో కూడా నటిస్తున్నాడు. అలాగే శౌర్యవ్ దర్శకత్వంలో మరో మూవీకి కమిట్ అయ్యాడు.

## 'రాకా' నుంచి దీపికా ఔట్..?



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, సెన్సేషనల్ డైరెక్టర్ అట్లీ కాంబోలో రాబోతున్న అత్యంత భారీ బడ్జెట్ చిత్రం 'రాకా'. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచే అంచనాలు ఆకాశాన్ని తాకాయి. ముఖ్యంగా బన్నీకి జోడీగా బాలీవుడ్ క్వీన్ దీపికా పదుకొణె నటిస్తుండటంతో ఈ క్రేజ్ మరింత పెరిగింది. అయితే, గత కొన్ని రోజులుగా ఈ ప్రాజెక్ట్ గురించి సోషల్ మీడియాలో రకరకాల వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీపికా పదుకొణె తాను రెండోసారి తల్లి కాబోతున్నట్లు ప్రకటించడంతో, 'రాకా' సినిమా నుంచి ఆమె తప్పుకుందని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ఆమె గర్భవతి కావడంతో యాక్షన్ సీక్వెన్స్‌లు చేయడం కష్టమని, అందుకే షూటింగ్ ఆగిపోయిందని, మేకర్స్ వేరే హీరోయిన్ కోసం వెతుకుతున్నారని వార్తలు వచ్చాయి. దీనికి తోడు సినిమాలో ఆమె పాత్ర నిడివిని కూడా తగ్గించబోతున్నారనే పుకార్లు ఫ్యాన్స్‌ను అయోమయంలో పడేశాయి. ఈ పుకార్లపై 'రాకా' చిత్ర బృందం తాజాగా స్పందించింది. ఇవన్నీ కేవలం అబద్ధపు వార్తలే అని తేల్చి చెప్పింది.

దీపికా పదుకొణె ఈ సినిమా నుంచి తప్పుకోలేదని, ఆమెనే హీరోయిన్‌గా కొనసాగుతుందని స్పష్టం చేశారు. వేరే ఎవరినీ తీసుకునే ఉద్దేశం లేదని క్లారిటీ ఇచ్చారు. షూటింగ్ ఎక్కడా ఆగలేదని, ముందుగా ప్లాన్ చేసిన షెడ్యూల్స్ ప్రకారమే పక్కాగా సాగుతోందని వెల్లడించారు. సినిమాలో దీపికా పాత్ర చాలా కీలకమని, ఆమె పాత్రను తగ్గించారనే వార్తల్లో అస్సలు నిజం లేదని మేకర్స్ విజ్ఞప్తి చేశారు. సన్ పిక్చర్స్ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఈ ఫాంటసీ ఎంటర్‌టైనర్‌లో దీపికా కొన్ని క్రేజీ యాక్షన్ సన్నివేశాల్లో కూడా కనిపించనుంది. ప్రస్తుతం ఆమె పరిస్థితి దృష్ట్యా, వైద్యుల సూచనల మేరకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటూ ఆ సీక్వెన్స్‌లను ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఏదేమైనా, అల్లు అర్జున్ - అట్లీ - దీపికా పదుకొణెల క్రేజీ కాంబో చెక్కుచెదరకుండా ఉందని తెలియడంతో బన్నీ ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అవుతున్నారు.

## ప్రభాస్ ఫ్యాన్స్‌పై థియేటర్ మేనేజ్‌మెంట్ దాడి



ప్రభాస్ నటించిన డార్లింగ్ సినిమా రీ-రిలీజ్ అయిన నేపథ్యంలో అభిమానులు థియేటర్లకు క్యూ కట్టారు. రెండు తెలుగు రాష్ట్రాలలో డార్లింగ్ ఆడుతోన్న థియేటర్లు హౌస్ ఫుల్ అయ్యాయి. ప్రస్తుతం తెలుగు చిత్ర పరిశ్రమలో రీ రిలీజ్ ట్రెండ్ కొనసాగుతోంది. ఇందులో భాగంగానే డార్లింగ్ సినిమాను కూడా రీలీజ్ చేశారు. అయితే ఈ సినిమా రీ రిలీజ్ అయిన నేపథ్యంలో ఓ వివాదాస్పద సంఘటన తెరపైకి వచ్చింది. డార్లింగ్ సినిమా చూసేందుకు వచ్చిన ప్రభాస్ ఫ్యాన్‌పై థియేటర్ మేనేజ్‌మెంట్ దాడి చేసినట్లు వీడియో వైరల్ గా మారింది. సుదర్శన్ థియేటర్ లో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఒక షోలో డార్లింగ్ సినిమా సాంగ్స్ వేసి, మరో షోలో వేయకపోవడంతో అభిమానులు అభ్యంతరం తెలిపారు. ఈ తరుణంలోనే సాంగ్స్ వేయాలని అడిగిన అభిమానిపై దాడి జరిగినట్టు సమాచారం అందుతోంది. ఇక ఈ సంఘటన జరిగిన నేపథ్యంలో ప్రభాస్ ఫ్యాన్స్.. థియేటర్ ముందు నిరసనకు దిగినట్లు తెలుస్తోంది.

## హిట్ కోసం శ్రీవిష్ణు కామెడీ స్కెచ్



వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ తనదైన కామెడీ టైమింగ్‌తో ప్రేక్షకులను అలరించే టాలీవుడ్ యంగ్ హీరో శ్రీవిష్ణు, ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్నారు. ఇటీవల ఆయన నటించిన 'మృత్యుంజయ', 'విష్ణు విన్యాసం' వంటి చిత్రాలు ఆశించిన స్థాయిలో బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేకపోయినా, శ్రీవిష్ణు క్రేజ్ మాత్రం తగ్గలేదు. తన తదుపరి చిత్రం కోసం ఒక అదిరిపోయే కామెడీ స్క్రిప్ట్‌ను ఆయన సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. నాగశౌర్య హీరోగా వచ్చిన 'రంగబలి' సినిమాతో దర్శకుడిగా పరిచయమైన పవన్ బసమశెట్టి, ఇప్పుడు శ్రీవిష్ణుతో తన రెండో సినిమానచిత్రాన్ని ప్లాన్ చేస్తున్నారట. ఈ మూవీని ప్రముఖ నిర్మాత సుధాకర్ చెరుకూరి తన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై నిర్మించబోతున్నట్లు తెలుస్తోంది. శ్రీవిష్ణు గతంలో 'రాజ రాజ చోర', 'సామజవరగమన' వంటి చిత్రాలతో తన కామెడీ టైమింగ్‌ను నిరూపించుకున్నారు. ఇక ఇప్పుడు మళ్ళీ అదే రేంజ్‌లో ఫుల్ లెంగ్త్ కామెడీతో ప్రేక్షకులను నవ్వించడానికి సిద్ధమవుతున్నారట శ్రీవిష్ణు. హిట్ కోసం కామెడీ బాట పట్టిన ఆయనకు ఈసారైనా హిట్ వస్తుందా? లేదా చూడాలి.